విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

భూ హక్కు చట్టం రద్దు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : ప్రజల హక్కులను కాలరాసే ఆంధ్రప్రదేశ్ నూతన భూహక్కు చట్టం రద్దు చేసే వరకు రాష్ట్రమంతా నిరసనలు జరుగుతాయని న్యాయవాదుల సంఘ ప్రధాన కార్యదర్శి కొట్టి రఘు రామ్ అన్నారు. గురువారం న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలు 17వ రోజు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రజా వ్యతిరేక చట్టం వల్ల ప్రజల ఆస్తులకు మరియు హక్కులకు రక్షణ లేకుండా పోతుందన్నారు. సంఘ అధ్యక్షుడు తుంగల హరిబాబు మాట్లాడుతూ లక్షల మంది న్యాయవాదులు న్యాయమూర్తులు కోర్టులు చేయలేని పని కొద్దిమంది అధికారులు ఎలా చేస్తారని ప్రశ్నించారు. పైగా వీరు ప్రస్తుత పాలనలో ప్రజాప్రతి నిధుల చేతిలో కీలుబొమ్మలుగా మారారని, అందువల్ల ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోతుందని, ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం న్యాయవాదుల సంఘ ఉపాధ్యక్షుడు మట్టా వెంకట సుబ్బారావు, సీనియర్ న్యాయవాదులు మహమ్మద్ రఫీ, నెహ్రూ, సదాశివరావు, రామకృష్ణ, జి శ్రీనివాస్, సాయన సుధాకర్, ఫణి, ఫయాజ్, సుధీర్, డి.పోతురాజు పి. శ్రీనివాస్, సాయి, శివ నాగరాజు, మహిళా న్యాయవాదులు అస్మతున్నీసా బేగం, లావణ్య, నవీన, గోవర్ధని, మణి, రోజా తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీతో పేదలకు మెరుగైన వైద్యం

పెలికాన్ హాస్పిటల్లో ఆరోగ్యశ్రీ వైద్య సేవలు ప్రారంభించిన ఎమ్మెల్యే కొడాలి నాని

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక నాగవరప్పాడులోని పెలికాన్ హాస్పిటల్లో ఆరోగ్యశ్రీ, ఇహెచ్ఎస్ వైద్య సేవలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) గురువారం ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ సేవలు ప్రారంభమైన పెలికాన్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ యలమంచిలి రోజా ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ డిఎస్పి పి.శ్రీకాంత్, ఐఎంఎ అధ్యక్షులు డా॥పాలడుగు వెంకట్రావ్, పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, నాయకులు మండలి హనుమంతరావు, మెరుగుమాల కాళీ, గొల్ల రామకృష్ణ, పాలడుగు రాంప్రసాద్, లోయ వరాలు, ప్రముఖ వైద్యులు పాల్గొన్నారు.

జయహో బీసీ సమావేశానికి టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర-గుడివాడ : జయహో బిసి సమావేశానికి వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో టిడిని బిసి నాయకులు కార్యకర్తలు. మంగళగిరిలో గురువారం జరిగే బిసి జయహు సభకు వెనిగండ్ల రాము నేతృత్వంలో బారి సంఖ్యలు టిడిపి శ్రేణులు బయలు దేరిన పలు వాహనాలకు టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మజ్జాడ నాగరాజు, దేవరపల్లి కోటి, తుమ్మలపల్లి రాధాకృష్ణ, సాంబయ్య, మసిముక్కు వేణు, అంగడాల శ్రీనివాసరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పమిడిముక్కల: మండల ఎస్టీయూ ఉపాధ్యాయుల నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ, వజ్రోత్సవ సంబరాలు పోస్టర్ ను ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులకు సిబ్బంది కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.టి.యు.జనరల్ సెక్రటరీ యం.ముత్తహార్ అలి, యం.ఫికోల్ పలువురు ఉపాధ్యాయులు,పి.రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చల్లపల్లిలో బాబు ష్యూరిటీ

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ... భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం స్థానిక నారాయణరావు నగర్ లోని 67వ బూత్ పరిధిలో జరిగింది. టీడీపీ నేతలు ఇంటింటికీ వెళ్లి మినీ మ్యానిఫెస్టోగా చంద్రబాబునాయుడు గతంలో ప్రకటించిన సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియచేశారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం టీడీపీ.. జనసేన కలయికను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి మోర్ల శివ, ఎంపీటీసీ పైడిపాముల కృష్ణకుమారి, పట్టణ అధ్యక్షుడు షేక్ నబీఘోరి, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మోర్ల ప్రసాద్, తోట సంధ్యారాణి, మేడికొండ రవిబాబు, కొఠారి సత్యం, మహమ్మద్ బుడే, షేక్ నాగూర్, మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ లాటరీ బుకీ అరెస్ట్

విశాలాంధ్ర- చల్లపల్లి : చల్లపల్లి మండలం రామానగరంలో సింగిల్ నెంబర్ లాటరీ బుకింగ్ నిర్వహిస్తున్న ముచ్చు రామ సుబ్బారావును అరెస్ట్ చేసినట్లు చల్లపల్లి ఎస్ఐ సిహెచ్. చిన్నబాబు తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని అతనివద్ద నుంచీ రూ.18వేల 730లను స్వాధీనం చేసుకుని, ఫోన్, బైక్ సీజ్ చేసినట్లు చెప్పారు. బుకీని విచారించగా లాటరీ నిర్వహణలో చల్లపల్లికి చెందిన పసుపులేటి లీలాకృష్ణ ప్రధాన పాత్ర అని తెలిసిందనీ, అతడిపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

31వార్డులో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-గుడివాడ : జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు ఎంతో ఉపయోగకరమాని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ అన్నారు. గురువారం స్థానిక 31వ వార్డ్ లో జగనన్న ఆరోగ్య సురక్ష ఫేస్-2 నిర్వహించి ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను. నాయకులు మండలి హనుమంతురావు, ఎం.వి నారాయణరెడ్డి, వార్డు పెద్దలు నైనవరపు శేషు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్లో పొదుపు చేసి లాభాలు పొందండి

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఎంతో చరిత్ర కలిగిన తపాలా వ్యవస్థలో పొదుపు చేసి లాభాలు పొందండి అని సర్పంచ్ గొరుముచ్చు ఉమా అన్నారు. జనంలో మనం ముందు పొదుపు తరువాతే విందు, భారతదేశ తపాల వ్యవస్థ అతి పురాతనమైన ఘన చరిత్ర కలిగిన తపాలా శాఖ దేశ నలుమూలలా సేవలను అందిస్తూ పూర్తిగా డిజిటల్ చేయబడిందని వారి సేవలను వేగవంతంగా అందిస్తున్నారన్నారు. గురువారం హెడ్ పోస్ట్మాస్టర్ కె మంగమ్మ ఆధ్వర్యంలో పోస్టల్ శాఖ ద్వారా అందిస్తున్న పధకాలను లంకమ్మమాన్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ గొరుముచ్చు ఉమా ముఖ్య అతిథిగా పాల్గొని పోస్టల్ పధకాలపై అవగాహన కల్గించారు. పోస్టల్ అసిస్టెంట్ సూపర్డెంట్ టి నాగరాజు, గోవర్ధన, టి.పి.ఎం ప్రసాద్ తదితరులు పాల్గొని పోస్టల్ శాఖ యొక్క పనితీరు ఎస్.బి, ఆర్.డి, టి.డి, ఎస్.ఎస్.సి., పిపిఎఫ్ లతో పాటు సుకన్య ఇన్సూరెన్స్ పాలసీలను మరియు పిసిఐ, ఆర్పిఎల్ మరియు ఆరోగ్య భీమా గురించి అవగాహన కల్గించారు.

రాంబాబు మృతి పార్టీకి తీరని లోటు

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని వెంట్రప్రగడ గ్రామ టిడిపి నాయకుడు జాజుల రాంబాబు (65) మృతి చెందిన విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా మృతదేహాన్ని సందర్శించి భౌతికకాయంపై టిడిపి కండువాను కప్పి గురువారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుమార్ రాజా మాట్లాడుతూ పార్టీ నిర్మించినప్పటి నుండి పార్టీకి సేవ చేసిన వ్యక్తి నేడు లేకపోవడం పార్టీకి తీరని నష్టమని వాపోయారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, లీగల్ విభాగం మండల శాఖ అధ్యక్షుడు గొరిపర్తి రవికుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కూచిపూడి సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చిన సీఎం జగన్

విశాలాంధ్ర-పెడన : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సామాజిక పింఛన్లు మూడు వేలకు పెంచుతామన్న హామీ నెరవేర్చారని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. వైయస్సార్ పింఛన్ కానుక పథకం కింద ప్రభుత్వం 2024 జనవరి 1 నుండి 3 వేలకు పెంచిన సందర్భంగా మార్కెట్ యార్డ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మంత్రి పాల్గొని గ్రామీణ పరిధిలోని లబ్ధిదారులకు, కొత్తగా పింఛన్ మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలతో పాటు పెంపు చేసిన పింఛన్ నగదు సీఎం లేఖ అందజేశారు. మండల పరిధిలో కొత్తగా పింఛన్ మంజూరైన 90 మందితో కలిపి మొత్తం 5886 మంది లబ్ధిదారులకు నెలకు 3 వేల చొప్పున రూ.1.70,29,500 అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఎన్నికలకు జగన్ పాదయాత్రలో పింఛన్లు 3000 వరకు పెంచుతూ పోతానని ఇచ్చిన హామీ మేరకు జనవరి 1నుండి పెంపు చేసిన పింఛన్లు అందిస్తున్నట్లు తెలిపారు. గతంలో పింఛన్ల కోసం పంచాయతీ ఆఫీసుల చుట్టూ తిరిగే పరిస్థితులు ఉండేవని అన్నారు. జగన్ సీఎం కాగానే వాలంటీర్లు ప్రతి నెల ఒకటో తేదీనే నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి తెల్లవారకముందే తలుపు తట్టి పింఛన్లు మీ చేతుల్లో పెడుతున్న విషయం మర్చిపోరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో పెడన ఎంపీపీ రాజులపాటి వాణి , మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ చారుమతి, కృత్తివెన్ను జడ్పీటీసి మైలారత్నకుమారి, వైస్ ఎంపీపీ యాదం రెడ్డి వరప్రసాద్, పెడన ఎంపీడీవో వి రెడ్డయ్య, తహసిల్దార్ పీ మధుసూదన రావు , స్థానిక నాయకులు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

గృహ అవసరాలకు 24 గంటలు విద్యుత్

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : గృహ అవసరాలకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే ధ్యేయమని మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని నాని అన్నారు. గురువారం స్థానిక భాస్కరపురం 33/11 కెవి సబ్ స్టేషన్ లో 8 యం వి ఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలో గణనీయంగా విద్యుత్ వాడు పెరగడంతో కోటి 30 లక్షలు రూపాయలతో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పాల హారిక మాట్లాడుతూ ప్రజల అవసరాలతో పాటు సౌకర్యాలు పెరిగాయని వచ్చే వేసవికాలంలో విద్యుత్తు వాడకం పెరుగుతుందని ప్రజా అవసరాల దృష్టిగా ట్రాన్స్ఫార్మర్ నెలకొల్పి మరో పది సంవత్సరాలు పాటు ఇబ్బందులు రాకుండా చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ సిపి డిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం భాస్కరరావు, ట్రాన్స్ఫార్మర్స్ డి ఈ రవి కిషోర్, ఏడిఈ సుకుమార్, ప్రొటెక్షన్ డి ఇ లక్ష్మీనారాయణ, విజయభాస్కర్ డిప్యూటీ మేయర్ మాడపాటి విజయలక్ష్మి, 11వ, 12వ డివిజన్ ఇన్చార్జిలు, పలు డివిజన్ల కార్పొరేటర్లు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ. 2.20 కోట్లతో బీటీ రోడ్డు

విశాలాంధ్ర-బంటుమిల్లి : అపరిష్కృతంగా మారిన కంచడం గ్రామం నుండి ముంజులూరు హైవె రోడ్డు వరకు ఆర్అండ్బి నిధులతో మంజూరైన బీటీ రోడ్డుకు గురువారం పనులు ప్రారంభించడం ఆనందదాయకమని కంచడం సర్పంచి బండారు చంద్రశేఖర్, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కొన్నేళ్లుగా గతుకులు, గుంటలతో కంచడం గ్రామం నుండి దదాపు 5 కిలో మీటర్ల దూరంలో ఉన్న ప్రధాన రహదారి ముంజులూరు గ్రామ హైవే రోడ్డు వరకు అధ్వన్నంగా ఉండేదని ,గ్రామస్తులు ,విద్యార్థులు పొరుగు గ్రామాలకు, కళాశాలలకు వెళ్లాలంటే ఇదే ప్రధాన రహదారి కావడంతో ఎన్నో ఇబ్బందులు పడుతు ,గుంటలలో పడిపోయి ప్రమాదాలకు గురవుతున్నారన్నారు .గత కొద్దీ రోజుల క్రితం కంచడం గ్రామంలో జరిగిన జగనన్న గడపగడపకు మన ప్రభుత్వంలో బాగంగా గ్రామనికి విచ్చేసి రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ,బందరు పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలసౌరి దృష్టికి గ్రామస్తులు ప్రధాన రహదారి దీనస్థితిని వివరించడం జరిగిందని సర్పంచి తెలిపారు .దీంతో స్పందించిన మంత్రి ,ఎంపీ తక్షణమే కంచడం గ్రామం నుండి ముంజులూరు గ్రామ హైవే వరకు రహదారి నిర్మాణానికి కృషిచేస్తామని హామీనిచ్చారన్నారు .ఆ హామీలో భాగంగా ఆర్ అండ్ బి శాఖ నిధుల నుండి 2 కోట్ల 20 లక్షల రూపాయల నిధులను మంజూరుచేయగా గురువారం రహదారి పనులకు శ్రీకారం చుట్టారన్నారు .రహదారి పనులను మండల వైసిపి పార్టీ అధ్యక్షులు స్మనం మహేష్ ,పార్టీ సినియర్ నాయకులు మలిశెట్టి రాజాబాబు ప్రారంభించారన్నారు. రహదారి నిర్మాణానికి కృషిచేసి నిధులను మంజూరు చేయించిన మంత్రి జోగి రమేష్కు, ఎంపీ బాలసౌరి కి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లేశ్వరం మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు పాలడుగుల బాబురావు ,కందుల నాగేశ్వరరావు గ్రామ ఎంపిటిసి సభ్యులు పాపాని భగవాన్, బ్యాంక్ చైర్మన్ కంచడంగ్రామస్తులు పుప్పాల కోటేశ్వరావు, పాపాని రంగారావు,పాశం ప్రసాదు యార్లగడ్డ శివ ఆదినారాయణ, ఎద్దు శాంతారావు, పెద్ద శేఖర్ బాబు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

అంగన్వాడీలను నిర్వీర్యం చేస్తున్నారు

విశాలాంధ్ర-బంటుమిల్లి :- అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సమ్మె లో భాగంగా గురువారం నాటికి 24 వ రోజుకు చేరుకుంది. ఈ రోజు నిరసన కార్యక్రమంలో బాగంగా బంటుమిల్లి బస్ స్టాండులో ఆగిన బస్సుల దుమ్ములను తమ చీర కొంగులతో తుడిచి నిరసన తెలిపారు . ఈ సందర్బంగ వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్టంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఐసిడిఎస్ ను నిర్వర్యం చేయాలని ,నిధులు కోత విధిస్తుందని, నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్న అంగన్వాడీ వర్కర్స్ కి హెల్పర్స్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని గత్యంతరం లేకనే ఈ సమ్మె చేయాల్సి వస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చర్చిలకు పిలిచి ప్రధానమైన డిమాండ్లు పరిష్కారం చేయకుండా సమ్మె కొనసాగిస్తే అంగన్వాడి వర్కర్స్ ని హెల్పర్స్ విధుల్లో నుంచి తొలగిస్తామని చెబుతుందని సుమారు లక్షల పదివేల మంది ఉన్న అంగన్వాడి వర్కర్స్ తీసేస్తే నీ భవిష్యత్తు ఏంటో అర్థం చేసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కృత్తివెన్ను, బంటుమిల్లి, పెడన మండలాల అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు.

హామీలు అమలు చేసిన ఘనత జగనన్నదే

విశాలాంధ్ర-పమిడిముక్కల: మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు,పాదయాత్ర లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి చూపించిన ఏకైక ముఖ్యమంత్రి జగనన్నే ని ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు.గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పమిడిముక్కల లో నూతన పెన్షన్లు, పెంచిన మొత్తాన్ని లబ్దిదారులకు అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవ్వ తాతల సామాజిక పింఛన్లు మూడువేలు పెంచుతామని చెప్పిన మాట నిలబెట్టుకోవడం జగనన్నకే సాధ్యమన్నారు.విపక్షాలు పనిగట్టుకుని బురద చల్లడం హేయమైన చర్య ని విమర్శించారు.పేదలు కార్పోరేట్ వైద్యశాల కు వెళ్ళే పనిలేకుండా ఇంటి వద్ద కే వైద్యులు వచ్చే ఏర్పాటు చేశారని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథం లో నడిపిస్తున్న జగనన్నే కే మరల ప్రజలందరూ మద్దతు పలకాలని పిలుపిచ్చారు.మండలం లో మామూలు పింఛన్లు తో పాటు కొత్తగా 115 పింఛన్లు ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో యంపిపి కాసాని వేద సుప్రజ వైస్ యంపిపి కొడమంచిలి మహేష్ గంజాల సీతారామయ్య మండల కన్వీనర్ యలమంచిలి గణేష్ బాబు వైసీపీ నాయకులు శొంఠి వెంకటేశ్వరరావు కె.రాంబాబు వై.శివ నాగమల్లేశ్వర రావు పలువురు సర్పంచులు యంపిటిసి లు అధికారులు తహశీల్దార్ డి. రాజ్యలక్ష్మి ఇఓపిఆర్డి కె.వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు

కాజలో పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-కూచిపూడి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గతఎన్నికల ముందుమేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం వైయస్సార్ పెన్షన్ కానుకను పెంచుతూ ఈ నెల నుంచి మూడువేల రూపాయలను ప్రతి లబ్ధిదారునికి అందిస్తున్నారని ఎమ్మెల్యే అనిల్ కుమార్ పేర్కొన్నారు. వైయస్సార్ పెన్షన్ కానుక వారోత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రంమొవ్వ మండలంలోని కాజ-1 సచివాలయ పరిధిలో నూతనంగా మంజూరైన పద్దెనిమిది పెన్షన్లను పంపిణీ చేశారు. సర్పంచ్ కొడాలి భవాని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండేటి ఇందిర, జడ్పిటిసి రాజులపాటి పార్వతి, ఎంపీటీసీలు పేకేటి వెంకటలక్ష్మి, కుటుంబరావు, ఎం డి ఓ జి. సుధా ప్రవీణ్, తాసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, వీఆర్వో జొన్నలగడ్డ రాఘవులు, మండలంలోని వివిధ శాఖల అధికారులు, పంచాయతీ గ్రేడ్ వన్ కార్యదర్శి ఏ డి వి ఎల్ ప్రసాద్, ఉప సర్పంచ్ మందా శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు పక్కా ఇళ్లు నిర్మించాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : అగ్ని ప్రమాద బాధితులకు పక్కా ఇల్లు నిర్మించే విధంగా కలెక్టర్ చొరవ తీసుకోవాలని లంకి శెట్టి ఫ్రెండ్స్ కన్వీనర్ లంకి శెట్టి బాలాజీ అన్నారు. చింతకుంటపాలెం, మరియు పెదపట్నం గ్రామంలోని అగ్ని ప్రమాద బాధిత కుటుంబాల కు లంకి శెట్టి ఫ్రెండ్ సర్కిల్ తరఫున నిత్యవసర వస్తువులు, బియ్యం, బట్టలు, వంట సామాగ్రి, కూరగాయలతో పాటు, ఆర్థిక సహాయం కూడా అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ చింతకుంటపాలెంలోని పుట్టి బాబురావు 75 సం. పక్షవాతంతో ఉన్న కుమార్తెతో సహాయం కోసం ఎదురు చూస్తున్నాడని, పెదపట్నంలోని తోకల దేవమణి 70 సం. ఇల్లు అగ్నికి ఆహుతి అయిందని, కావున ఈ రెండు కుటుంబాలకు జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని పక్కా ఇల్లు కట్టించి ఇచ్చేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు మాజీ కౌన్సిలర్ లంకి శెట్టి వనజ, మాదిరెడ్డి అంజిబాబు, మాదిరెడ్డి బాబా, ఏరువ హేమశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

24వ రోజుకు అంగన్వాడీ సిబ్బంది సమ్మె

విశాలాంధ్ర-కూచిపూడి : గత నెల 12వ తారీకు నుంచి నిరవధికంగా అంగన్వాడీ సిబ్బంది నిర్వహిస్తున్న నిరాహార దీక్ష, సమ్మె గురువారం నాటికి 24వ రోజుకు చేరింది. ప్రభుత్వం ఈనెల 5వ తారీఖు(శుక్రవారం) లోపు విధులకు హాజరు అవ్వాలని లేని పక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఉత్తర్వులు జారీ చేసినా పట్టుదల విడవకుండా దీక్ష కొనసాగిస్తున్నారు. మొవ్వ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో మొవ్వ ఘంటసాల చల్లపల్లి మండలాల నుంచి విచ్చేసిన సిబ్బంది సి.డీ.పీ.ఓ. కార్యాలయం ముందు బైఠాయించి నినాదాలు చేస్తూ డిమాండ్ల సాధన అమలు జరిగే వరకు సమ్మె కొనసాగిస్తామంటూ యూనియన్ నాయకులు స్పష్టం చేశారు.

కెరీర్ గైడెన్స్పై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-హనుమాన్ జంక్షన్ : మానవతా స్వచ్ఛంద సేవ హనుమాన్ జంక్షన్ వారు గురువారం వేలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ అవగాహన కలిగించారు. సంస్థ రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు టెన్త్ క్లాస్ తరువాత ఏఏ కోర్సులు ఉన్నాయని కాలేజీలు ఎక్కడెక్కడ ఉన్నాయి, వాటి వివరాలను తెలియజేశారు. తదుపరి గత సంవత్సరం 6,7, 8, 9 తరగతులలో ఉత్తీర్ణులైన వారికి బహుమతులు అందించారు. పథమ బహుమతిగా 1000 రూపాయలు, ద్వితీయ బహుమతిగా 500 రూపాయలతో పాటు ు పెద్దబాలశిక్ష, జ్ఞాపిక, ప్రశ్నపత్రం అందించారు. ఈ కార్యక్రమానికి సంస్థ అధ్యక్షులు కూరెళ్ళ సుభాచారి సెక్రటరీ కల్లేపల్లి నారాయణరావు డైరెక్టర్స్ కొట్లాని రామచంద్రరావు జన్యావుల సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే విజయ్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వారం వ్యవధిలో మెగా డీఎస్సీ ప్రకటించాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : వారం రోజుల వ్యవధిలో ప్రభుత్వం వెంటనే మోగా డిఎస్సి ప్రకటించాలని నిరుద్యోగ జెఎసి హెచ్చరికలు జారీ చేసింది. నిరుద్యోగ జెఎసి ఆధ్వర్యంలో జెఎసి రాష్ట్ర కన్వీనర్ సిద్దిక్, జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు ఆధ్వర్యంలో డిఎస్సి అభ్యర్థులు వందలాదిగా రోడ్డు ఎక్కి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిద్దిక్, శేషుబాబులు మాట్లాడుతూ వారం రోజులలో మోగా డిఎస్సి ప్రకటించకపోతే తాడేపల్లి పాలెస్లో ముట్టడిస్తామని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో నిరుద్యోగుల సత్తా ఎంటో జగన్మోహన్రెడ్డికి చూపిస్తామని బస్టాండ్ సెంటర్లో ఆందోళన చేసి మానవహారం చేపట్టారు. జగన్మోహన్రెడ్డిని నమ్మి మోసంపోయాం, తప్పు చేశాం అంటూ నినాదాలు చేస్తూ చెప్పులతో కొట్టుకున్నారు. ప్రతి సంవత్సరం మోగా డిఎస్సి ఇవ్వకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి మోసం చేశారంటూ డౌన్ డౌన్ సిఎం అంటూ ఆందోళన చేశారు. ఒక దశలో పోలీసులు డిఎస్సి అభ్యర్థులను అరెస్టు చేసేందుకు వాహనాల్లోనికి ఎక్కించేందుకు ప్రయత్నాలు చేయగా మరోక వైపు నుండి మిగిలిన అభ్యర్థులు లారీల చక్రాల క్రింద పడుకుని ఆందోళ చేయడంతో చేసేది ఏమీ లేక పోలీసులు వెనుకకు తగ్గారు. డిఎస్సి అభ్యర్థుల నిరసన కార్యక్రమానికి టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, ఆ పార్టీ నేతలు, జనసేన నేతలు మద్దతు పలికారు.

క్యాలెండర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కొడాలి నాని

విశాలాంధ్ర-గుడివాడ : నందివాడ మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండరన్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ఆవిష్కరించారు. బుధవారం నూతన సంవత్సర క్యాలండర్ను కొడాలి నాని పార్టీ నేతలకు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నందివాడ మండల ప్రజల త్రాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం అయ్యేలా ఇప్పటికే చర్యలు చేపట్టామన్నారు. నిత్యం తన వెన్నంట నిలుస్తూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న మండల నాయకత్వానికి ప్రతేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి పేయ్యల ఆదాం, పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, నాయకులు కొండపల్లి కుమార్రెడ్డి, దేశిరెడ్డి రామ్మోహన్రెడ్డి, చింతాడ నాగూర్, గుల్లపూడి చంద్రశేఖర్, తోట నాగరాజు, తమ్మినేని రోమేశ్వరరావు, కందుల నాగరాజు, మెరుగుమాల కాళీ, మండలి హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

వ్యాను ఢీకొని సైక్లిస్ట్ మృతి

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం నిడుమోలు వద్ద గురువారం మధ్యాహ్నంజరిగిన వాహన ప్రమాదంలో తరకటూరుకు చెందిన 53 సంవత్సరాలు వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు కూచిపూడి ఏఎస్ఐ సయ్యద్ అబ్దుల్.విక్రమ్. వెల్లడించారు. గూడూరు మండలం తరకటూరు గ్రామానికి చెందిన బాదర్లబ్రహ్మం (53)(తండ్రి. కోటేశ్వరరావు) మొవ్వ మండలంలోని నిడుమోలు గ్రామానికి స్వంత పనిపై సైకిల్ పై వస్తుండగా వెనకనుంచి ఏపీ 39 టిటి 7512 నెంబర్ గల వ్యాన్ డ్రైవర్ అతివేగంగా వస్తూ సైకిలిస్టును ఢీకొట్టాడు. దీనితో సైకిల్.పై వస్తున్న బ్రహ్మానికి తలకి ఎడమ కాలుకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతిని వరసకు కొడుకైన బాదర్ల చెన్నకేశవఇచ్చిన ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు, పంచనామా అనంతరం శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం బందరు ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భవానీలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): శ్రీదుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో భవానీ దీక్ష విరమణలు రెండో రోజు కొనసాగుతున్నాయి. ఈనెల 3వతేదీ నుంచి 7వతేదీ వరకు జరిగే భవానీ దీక్ష విరమణలకు భక్తులు ఇంద్రకీలాద్రికి పొటెత్తుతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్నాటక, ఒడిశా నుంచి కాక ఇతర ప్రాంతాల నుంచి భవానీ మాలధారులు దీక్ష విరమణకు ఇంద్రకీలాద్రికి తరలివస్తున్నారు.దీక్ష విరమణ నేపథ్యంలో దేవాదాయ శాఖ, పోలీసు, రెవిన్యూ, కార్పొరేషన్ అధికారులు ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణంతో పాటు దేవస్థాన ఘాట్ రోడ్డు రాజగోపురానికి రంగులరంగుల విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. భవానీలు తెల్లవారుజామునుండే నగరానికి చేరుకుంటున్నారు. పలువురు భక్తులు ఇంద్రకీలాద్రికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుంటున్నారు. పవిత్ర కృష్ణానదిలో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం గిరి ప్రదక్షణ చేస్తున్నారు. గిరి ప్రదక్షణ మార్గాల్లో భవానీలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలీసు శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అలాగే స్వచ్ఛంధ సంస్థలు భవానీలకు పాలు, పండ్లు పంపిణీ చేస్తున్నారు. గిరి ప్రదక్షణ పూర్తి చేసిన భవానీలు వినాయకగుడి వద్దకు చేరుకుని క్యూలైన్ ద్వారా కొండపైకి చేరుకుంటున్నారు. భక్తులు అమ్మవారిని దర్శనం అనంతరమే కొండ దిగువ ఉన్న హోమగుండ వద్ద ఇరుముడులు సమర్పిస్తున్నారు. మొదటి రోజు 70 వేల మంది భవానీ దీక్షలు అమ్మవారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

ఢిల్లీ పబ్లిక్‌స్కూల్ అధినేత పరిమి రమేష్‌కు జల్లి విల్సన్ నివాళి

విశాలాంధ్ర-విజయవాడ : విజయవాడ రూరల్ మండలం నిడమానూరులో బుధవారం ఆకస్మికంగా మరణించిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ అధినేత పరిమి రమేష్(64)కు సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ నివాళులర్పించారు. రమేష్ మరణించిన వార్త తెలిసిన వెంటనే ఆయన హుటాహుటిన నిడమానూరులోని రమేష్ నివాసానికి చేరుకుని తన మిత్రుని భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి వెంట ప్రస్తుత గ్రామ సర్పంచ్ శీలం రంగారావు, వారి ఏకైక కుమారుడు పరిమి వంశీ తదితరులు ఉన్నారు. అనంతరం జల్లి విల్సన్ మాట్లాడుతూ రమేష్ తాను అనేక విద్యావైజ్ఞానిక సదస్సుల్లో పాల్గొన్నామని తెలిపారు. విషయవాడలో జరిగిన సీపీఐ జాతీయ , రాష్ట్ర మహాసభలకు పరిమి రమేష్ పెద్ద అండగా నిలిచారని గుర్తు చేసుకున్నారు. రమేష్ గ్రామ మాజీ సర్పంచ్, గ్రామ కో-ఆపరేటీవ్ బ్యాంక్ మాజీ అధ్యక్షులు, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ అధినేత, విద్యావేత్తగా అనేక సేవలు అందించారని కొనియాడారు. రమేష్ తండ్రి దివంగత పరిమి హనుమంతరావు గ్రామ సర్పంచ్‌గా, మండల పరిషత్ అధ్యక్షులుగా, దీర్ఘకాలంగా రాజకీయాలలో ఉన్నారని చెప్పారు. తండ్రి బాటలో ప్రజాసేవలో రమేష్ 2001 నుంచి 2006 వరకు కాంగ్రెస్ పార్టీ తరుపున గ్రామ సర్పంచ్‌గా అశేషసేవలు అందించారని చెప్పారు. గ్రామ పీఏసీఎస్ ద్వారా రైతులకు, సామాన్య ప్రజలకు సహకార సేవలు అందించి అందరి మనన్నను పొందారని తెలిపారు. ప్రతిష్టాకరమైన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ స్థాపించి ఆ ప్రాంతంలో విద్యాభివృద్ధికి గౌరవం పెంచారన్నారు. వారి కుమారుడు పరిమి వంశీ కూడా కుటుంబ వారసత్వంగా ప్రజా సేవలోనే జీవిస్తున్నారని తెలిపారు. గురువారం జరిగిన రమేష్ అంతిమ యాత్రలో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఆ ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

తెలుగు కవులకు సోమేపల్లి లేనిలోటు తీర్చలేనిది

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): కవిగా తన సాహిత్య ప్రయాణాన్ని ప్రారంభించి, సంపాదకుడుగా కవిత్వదోహదకారిగా సోమేపల్లి తెలుగు యువకవులకు అండగా నిలిచారని కవి చలపాక ప్రకాష్ అన్నారు. 34వ విజయవాడ పుస్తకమహోత్సవం ఎనిమిదో రోజు గురువారం కేతు విశ్వనాథ రెడ్డి సాహిత్యవేదికపై సోమేపల్లి వెంకట సుబ్బయ్య సంస్మరణ సభ నిర్వహించారు. కవిగా తాను వెలుగులోకి రావడం కన్నా, పలువురు కవులను వెలుగులోకి తేవడానికే ఆయన ప్రాధాన్యతనిచ్చారని ఆయన వివరించారు. ఈ సభలో పుస్తకమహోత్సవ సంఘం అధ్యక్షులు మనోహర్ నాయుడు, గోళ్ల నారాయణరావు, ఆంజనేయరాజు, శ్రీవశిష్ఠ తదితరులు పాల్గొన్నారు.

హిందీలోకి అనువాదాలు పెరగాలి

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): ఇతర భాషల్లోకి తెలుగులోకి అనువాదాల కన్నా, తెలుగులోంచి ఇతర భాషల్లోకి ముఖ్యంగా హిందీలోకి అనువాదాలు పెరగాలని ప్రముఖ రచయిత యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ చెప్పారు. 34వ విజయవాడ పుస్తకమహోత్సవం ఎనిమిదో రోజు గురువారం కేతు విశ్వనాథ రెడ్డి సాహిత్యవేదికపై నిర్వహించిన కార్యక్రమంలో సాహిత్య అకాడమీ అవార్డు పొందిన దేవీప్రియ తెలుగు కవిత్వం 'గాలి రంగు' పుస్తకానికి హిందీ అనువాదం 'హవా కా రంగ్' ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగులో జరుగుతున్న అద్భుతమైన సాహిత్య సృష్టిని దేశమంతటికీ చేర్చాల్సిన బాధ్యత కూడా తెలుగువాళ్లే తీసుకోవాలన్నారు. హిందీ అకాడమీ అధ్యక్షులు పేరిశెట్టి శ్రీనివాసరావు కవిత్వ తీరుతెన్నులు భారతీయ కవిత్వంలో వస్తున్న మార్పుల గురించి మాట్లాడారు. అనువాదం అంటే రెండు భాషాసమాజాల మధ్య సేతువుగా పనికి వస్తుందన్నారు. బండ్ల మాధవరావు సభకు అధ్యక్షత వహించారు. వెన్నా వల్లభరావు, కొచ్చెర్లకోట వెంకట సుబ్బారావులు సభలో పాల్గొన్నారు.

'బై జ్యూస్'పై కేసు నమోదు చేయాలి

బైజ్యూస్‌తో రాష్ట్ర ప్రభుత్వ ఒప్పందం విరమించుకోవాలి

అక్రమ కేసులు ఉపసంహరించుకోవాలి...!

బై జ్యూస్ క్యాంపస్ వద్ద విద్యార్థి యువజన సంఘాల నాయకులు అరెస్ట్

విశాలాంధ్ర-విజయవాడ : బై జ్యూస్ సంస్థపై కేసులు నమోదు చేయాలని, విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న బైజ్యూస్ ట్యూషన్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వ ఒప్పందాన్ని ఉపసంహరించుకోవాలని ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏలూరు రోడ్ బై బైజ్యూస్ ట్యూషన్ పాయింట్ ఎదురు ఆందోళన చేట్టారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.సాయికుమార్, ఉప్పుటూరి అరుణ్‌కుమార్, ఏఐవైఎఫ్ నాయకులు లంకె సాయి కుమార్, ఏఐయస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు రంజిత్, జగదీశ్, సురేష్, అయ్యప్ప, బి.జగదీశ్,బి.ప్రసాద్, ఎం.లాల్ మోహన్ లను పోలీసులు అరెస్ట్ చేశారు. బై జ్యూస్ సంస్థ దగ్గర ఆందోళనకు బయలుదేరిన ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పరుచూరి రాజేంద్ర బాబు, నక్కి లెనిన్ బాబు లను హనుమాన్ పేటలో అరెస్ట్ చేసీ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిదో తరగతి విద్యార్థులకు 3 సంవత్సరాలుగా ట్యాబ్‌లను పంపిణీ చేస్తుందని, ట్యాబ్‌లను పంపిణీ చేయడానికి రూ. 3500 కోట్లు బైజూస్ సంస్థకి ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంద న్నారు. విద్యార్థులకు తరగతులు అర్థం కానప్పుడు డౌట్స్ క్లారిఫై చేసుకోవడానికి తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు సబ్జెక్ట్ నీ అర్థం చేసుకోవడానికి బైజూస్ ట్యూషన్ పాయింట్స్‌ని బైజూస్ సంస్థ ఏర్పాటు చేసిందన్నారు. ప్రతి విద్యార్థి దగ్గర నుండి రూ.15వేలు కట్టించుకొని అడ్మిషన్ చేసుకుందన్నారు. ఎవరైనా ఒక నెల తర్వాత తరగతులు వద్దనుకుంటే వాళ్ల ఫీజులు మొత్తం వాపసు చేస్తామని బైజూస్ ప్రతినిధులు తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి ఎవరైనా తల్లిదండ్రులు ఒకేసారి రూ.60వేలు ఫీజులు చెల్లించలేనప్పుడు బజాజ్ ఫైనాన్స్ ద్వారా ఈఎంఐ రూపంలో ప్రతినెల రూ.5వేల నుంచి రూ.6వేల వరకు ఈఎంఐ సౌకర్యం కల్పిస్తామని తల్లితండ్రులను దగా చేస్తున్నారని ధ్వజమెత్తారు. బైజూస్ అనేది దేశంలో దివాలా తీసిన సంస్థ అని. ఇప్పటికే బైజూస్ మీద మనీ లాండరింగ్ కేసులు కూడా నమోదయ్యాన్నారు. రూ.9200 కోట్లు ఇతర దేశాలకి మనీలాండరింగ్ చేశారనీ, అటువంటి సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసు కోవడం దుర్మార్గమని అన్నారు. ట్యాబుల పేరుతో కోట్లాది రూపాయలు ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నారని, విద్యార్థులకు నష్టం కలిగిస్తూ, తల్లిదండ్రుల దగ్గర నుండి లక్షల రూపాయలు వసూలు చేస్తున్న, బైజూస్ టూషన్ పాయింట్స్ పేరుతో కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని కొల్లగొడుతున్న బై జ్యూస్ దగాకోరుతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాన్ని ఉపసంహరించు కోవాలనీ డిమాండ్ చేశారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఉన్న యువజన, విద్యార్థి నాయకులను వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు,డిహెచ్‌పియస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బుట్టి రాయప్ప, సీపీఐ నాయకులు తాడి పైడయ్య, కొట్టు రమణ లు పరామర్శించారు.

కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ (సిఐటియు) యూనియన్ ఆధ్వర్యంలో 24 వరోజు రోజు గురువారం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సి ఐ టి యు జిల్లా కమిటీ సభ్యులు బి రాము మాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగవాడీల సమస్యలు పరిష్కరించడం లో తీవ్రంగా జాప్యం చేస్తున్నాయని, వేతనాలు పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని, ఇతర సమస్యలపై అనేక మార్లు ప్రభుత్వానికి, అధికారులకు విజ్ఞప్తులు వేశాము. మార్చి 23వ తేదీన శాసనమండలిలో ఐసిడిఎస్ మంత్రి అంగన్ వాడీ యూనియన్లతో మాట్లాడి సమస్యలు పరిష్కారం చేస్తామని ఇచ్చిన హామీ ఇంత వరకు నెరవేరలేదు. అక్టోబర్ 3వ తేదీన అధికారులతో జరిగిన చర్చలలో అంగన్వాడీల సమస్యలు పరిష్కారం కాలేదని ఈ నేపథ్యంలోనే నిర్వదిక సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కోటా కృష్ణ, దంతాలు వెంకటేశ్వర్లు, అంగన్వాడి యూనియన్ నాయకులు మధుకుమారి,అంజమ్మ విశాలాక్షి, సువర్చల, రత్నకుమారి, లక్ష్మీ,మేరి, లీల జానమ్మ, ఉమారాణి ఖాజాబి, హసీనా తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మున్సిపల్ వర్కర్స్ సమ్మె

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: మున్సిపల్ ఉద్యోగులు, కాంటాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగాల పర్మినెంట్ కొరకు ఏపీ మున్సిపల్ వర్కర్స్ మరియు ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు), (ఏఐటీయుసి) ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరవధిక సమ్మె గురువారం 10 రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ సర్కిల్ లోని కార్మికులు తమ సమస్యను పరిష్కరిస్తానని కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే సామినేని ఉదయభాను కార్మికుల వద్దకు వచ్చి సమ్మెను విరమించాలని, గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వం కార్మికులకు ఎక్కువ వేతనం ఇచ్చామని తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు, అలవెన్స్ ఇవ్వాలని, డ్రైవర్లకు 18,500 ఇవ్వాలని, మున్సిపల్ ఆప్కాస్ ఉద్యోగులు, కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్, గాడ్యూటీ సగం జీతం, పెన్షన్ ఇవ్వాలని, సిబ్బందికి సిపిఎస్ రద్దు చేసి, ఓ పి ఎస్ ను అమలు చేయాలని, విలీన పంచాయతీలలో కరోనా, వరదలు, విపత్తుల సందర్భంగా కొత్తగా తీసుకున్న కార్మికులకు జీతాలు, హెల్త్ అలవెన్స్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి ఐ టి యు, ఏ ఐ టీ యు సి నాయకులు కోట కృష్ణ,దంతాల వెంకటేశ్వర్లు రావేళ్ళ శేషు ఎ ఐ టీ యు సి నాయకులు అంబోజి శివాజీ, పోతుపాక వెంకటేశ్వర్లు, మున్సిపల్ వర్కర్స్ ఎలకమ్మ, మార్తమ్మ, సమాధానం, వి భాస్కర్, వి వెంకట్ నారాయణ, ప్రసాద్, వాసు, తిరుపతమ్మ తదితర కార్మికులు పాల్గొన్నారు.

కౌలు రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-ఏ కొండూరు: రాష్ట్రంలో అత్యధిక మంది వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు వ్యవసాయ కూలీలు రైతుల వద్ద భూములు కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నారని పంటలు చేతికొచ్చే సమయంలో అతివృష్టి అనావృష్టి వల్ల మరియు చీడపీడలతో పంటలు దెబ్బతింటే వారిని ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్నదని కౌలు రైతులను ఆదుకొని ఆత్మహత్యల నివారించాలని ఎన్టీఆర్ జిల్లా సంఘ నాయకులు దాడి ఆదినారాయణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు తిరువూరు నియోజకవర్గ రైతు సంఘ అధ్యక్ష కార్యదర్శులు ఉన్నం సాంబశివరావు నృసింహాద్రి వనమాలిలతో కలిసి ఏ కొండూరు మండలం గొల్లమందల గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆదినారాయణ మాట్లాడుతూ కౌలు రైతులు భూ యజమానికి ముందే కవులు చెల్లించాలని తదుపరి పంటలకు అప్పుచేసి పంటలు పండిస్తే కొనేనాథుడు లేక అమ్మ చూపితే దళారులు ప్రవేశించి వారికి నచ్చిన రేటు పెట్టి కొనుగోలు చేస్తున్నారని పంటకి గిట్టుబాటు ధర రాక రైతుల అప్పుల పాలవుతున్నారని ప్రభుత్వం వెంటనే వీరిని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి వనమాలి మాట్లాడుతూ రైతులకు కౌలు రైతులకు విత్తనాలు పురుగు మందులు సబ్సిడీ ధరలతో సరఫరా చేయాలని వ్యవసాయ అధికారులతో నిత్యం పర్యవేక్షణ చేసి రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. సీపీఐ ఏ కొండూరు మండల కార్యదర్శి మేకల డేవిడ్ పాల్గొని మాట్లాడుతూ నకిలీ పురుగుమందులు అరికట్టి వాటిని సరఫరా చేస్తున్న ఎరువులు షాపులవారిపై చర్యలు తీసుకోవాలని భూ యజమానితో సంబంధం లేకుండా పంటలు నష్టపోతే ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారం కౌలు రైతులకే సిందే విధంగా చర్యలు చేపట్టాలని దళారీ వ్యవస్థను రూపుమాపి బ్లాక్ మార్కెట్ ని నియంత్రించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ జిల్లాకౌలు రైతుల సదస్సుఈ నెల ఆరవ తారీకు శనివారం ఏ కొండూరు మండలం చీమలపాడు న్యాయంపల్లి రామకృష్ణ గారి మ్యాంగో మార్కెట్ నందు ఉదయం 10 గంటలకు జరుగుతుందని కౌలు రైతుల భవిష్యత్తు కర్తవ్యాలపై సమీక్ష ఉంటుందని రైతులు కౌలు రైతులు సకాలంలో ఈ సదస్సు కు హాజరవ్వాలని డేవిడ్ కోరారు.

ట్రైయిలీ లిపితో అంధుల జీవితాల్లో వెలుగులు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : అందుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ట్రైయిలీ లిపిని సద్వినియోగం చేసుకొని.. జీవితంలో ఉన్నత శిఖరాలను అదిరోహించాలని కలెక్టర్ ఎస్.డిల్లీరావు సూచించారు.అంధుల ఆశాజ్యోతి లూయిస్ ట్రైయిలీ 215వ జయంతి సందర్భంగా గాంధీనగర్ ప్రెస్‌క్లబ్లో జిల్లా విభిన్న ప్రతిభావంతులు, టీజీ, వయోవృద్దుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ట్రైయిలీ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతధిగా కలెక్టర్ డిల్లీరావు విచ్చేశారు. కలెక్టర్, విభిన్న ప్రతిభావంతులు, అధికారులతో కలిసి లూయిస్ ట్రైయిలీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి.. శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి సౌకర్యాలూ లేని రోజుల్లో చేతి వేళ్లతో చుక్కలను స్పృశించడం ద్వారా చదవగలిగే లిపిని ఆవిష్కరిం చడంతో లూయిస్ ట్రైయిలీ మహా మనిషిగా నిలిచారని ఆ లిపిని ఉపయోగించు కొంటూ ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసి నచ్చిన రంగంలో ఎదిగేందుకు కృషిచేయాలన్నారు.బాల్యంలో ప్రమాదవశాత్తు చూపు కోల్పోయినా ధైర్యంతో ముందడుగు వేసి సరళమైన లిపిని లూయిస్ ట్రైయిలీ ఆవిష్కరించారన్నారు. హెూం ఓటింగ్ సౌకర్యమూ ఉంది. కార్యక్రమం సందర్భంగా సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపిషన్ (స్వీప్)లో భాగంగా విభిన్న ప్రతిభావంతులకు ఓటు ప్రాధాన్యం, ఓటు నమోదు, వివిధ ఫారాలు తదితరాలపై అధికారులు అవగాహన కలిగించారు. 40 శాతం, అంతకంటే అధిక వైకల్యం ఉన్నవారికి భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) హెూం ఓటింగ్ సౌకర్యాన్ని కల్పిస్తోందని.. ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. తమ గ్రామ,వార్డు సచివాలయ పరిధిలోని బీఎల్వోను సంప్రదించి ఫారం- 8 ద్వారా పీడబ్ల్యూడీ మార్కింగ్ చేయించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, టీజీ, వయోవృద్దుల సంక్షేమ శాఖ ఏడీ వి. కామరాజు, ఎన్ఎబ్బీ ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రెసిడెంట్ హసీమ్, విజువల్లీ చాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దుర్గారావు, న్యూ లైఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి, యువజన సంక్షేమ అధికారి శ్రీనివాస్, సహాయ సాంఘిక సంక్షేమ అధికారి డి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్దుల సహకార సంస్థ చైర్పర్సన్ ముంతాజ్ పఠాన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎం.ఏ. కుమార్ రాజా.. నూతన సంవత్సర కేలండరు, డైరీని ఆవిష్కరించారు.

ఎంపీపీ విద్యార్థినీల ప్రతిభ

విశాలాంధ్ర-విజయవాడ : వైఎస్సార్ కాలనీలోని ఎంపీపీ స్కూల్ ఐదవ తరగతి విద్యార్థినీనులు ప్రతిభ చాటారు. ఇటీవల సిద్దార్థ కాలేజీ ఆడిటోరియంలో ఎంబీబీకే వారు నిర్వహించిన ఆరవ పిల్లల పండుగ అమరావతి బాలోత్సవంలో జక్కండిపూడి ఎంపీపీ స్కూల్ విద్యార్థినులు జానపద నృత్య, చిత్రలేఖనం ప్రదర్శించి ప్రతిభ చాటారు. మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఆదేశాల మేరకు గొల్లపూడి సెగ్మెంట్ ఎంపీటీసీ షేక్.సైదాబీ భర్త రాష్ట్ర ఫకీర్ ముస్లీం సంఘం అధ్యక్షులు షేక్.హిమావళి విద్యార్థినులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థినులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ సురేష్, వైఎస్సార్ 24 ఫౌండేషన్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు రంగారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యూసఫ్, ఉపాధ్యాయులు ఎల్.మాధవరావు, సిహెచ్.కామేశ్వరరావు, పి.పద్మజా, రాజేశ్వరి, స్కూల్ విద్యార్థినులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

చాట్రాయి తహశీల్దారు హఠాన్మరణం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: చాట్రాయి తహశీల్దారు చిట్టిపోతుల విశ్వనాథరావు(54) గురువారం ఉదయం విస్సన్నపేటలో హఠాన్మరణం పొందారు. గత కొంతకాలంగా విస్సన్నపేటలో నివసిస్తున్న ఆయన ఉదయం ఇంటి వద్ద స్పృహ తప్పి పడిపోయారు. కుటుంబసభ్యులు వెంటనే 108 వాహనంలో విస్సన్నపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా, అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. చాట్రాయి మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు విస్సన్నపేట వైద్యశాలకు తరలివచ్చి, నివాళులర్పించగా, అనంతరం స్వగ్రామం ఎ.కొండూరు మండలం కంభంపాడుకు మృతదేహాన్ని తరలించారు.

6న ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రముఖ సోషలిస్ట్ నాయకులు, సమతా పార్టీ మాజీ జాతీయ అధ్యక్షులు వి.వి. కృష్ణారావు ఆధ్వర్యంలో ఆత్మీయ కలయిక జరుగుతుందని ఈ ఏదాది కుడా ఈనెల 6న నగరంలో ఉన్న సిద్దార్థ ఆడిటోరియం లో సాయంత్రం 4 గంటల నుండి జరుగుతుదని దీనికి ప్రధాన వ్యక్తగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముకేష్ కుమార్ మీనా (ఐఎఎస్) వస్తున్నారని ఆత్మీయ కలయిక ఎగ్జిక్యూటివ్ మెంబర్ టి. దామోదర్ తెలిపారు. గురువారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఆహ్వాన పత్రం విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరం సాధారణ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖ్య ఉపన్యాసం ఇస్తున్నారన్నారు. ఆలోచనలు ఇచ్చిపుచ్చుకోవటానికి ఒకరు ఒకరు అర్థం చేసుకోవడానికి ఈ ఆత్మీయ కలయిక విజయ అంతం చేయడానికి అందరం కృషి చేద్దామని ప్రతి ఒక్కరు భాగస్వాములు అవ్వాలని పిలుఉ నిచ్చారు.అనాటి సభకు సిపిఐ,సిపిఎం నాయకులు వస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జి.కిషోర్‌కుమార్,నందిగం కిషోర్,భానుసందర్‌సెన్‌పి సురేష్,పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి ఎంపీ శంకుస్థాపన

విశాలాంధ్ర-రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలంలోని కొత్తరెడ్డిగూడెం నుంచి కూనపరాజుపర్వ వెళ్లే బ్లాక్ టాప్(బీటీ) రహదారి అభివృద్ధి పనులను ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్‌లు గురువారం శంకస్థాపన చేశారు. ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన (పీఎంజీఎస్వై-111) నిధులతో 5 కిలోమీటర్ల పొడవునా ఈ రహదారి నిర్మించారు. ఈ సందర్భంగా వైసీపీ శ్రేణులు, టీడీపీ శ్రేణులు ఉత్సహంగ బైక్ ర్యాలీ నిర్వహించారు. రెడ్డిగూడెం నుంచి కూనపరాజుపర్వ గ్రామం వరకు ఈ బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ రాఘవాపరంలోని పీఏసీఎస్ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి ఇంటి వద్ద నుంచి వైసీపీ నాయకులు కార్యకర్తలతో కలసి ర్యాలీగా ప్రారంభోత్సవ, శంకుస్థాప కార్యక్రమ సభాస్థలికి చేరుకోగా విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్ నాగులూరు గ్రామ నుంచి కొత్తరెడ్డిగూడెం శంకుస్థాపన కార్యక్రమ సభాస్థలికి ర్యాలీగా చేరుకున్నారు.

షర్మిల రాక తో కాంగ్రెస్ విజయబావుట ఎగరవేయటం ఖాయం

విశాలాంధ్ర-వీరులపాడు: ఢిల్లీలోని అఖిల భారత కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే,రాహుల్ గాంధీ,సోనియా గాంధీ ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖరరెడ్డి కుమార్తె షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరటం హర్షణీయం అని విజయవాడ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దేవరకొండ శ్రీనివాసరావు అన్నారు. కాంగ్రెస్ పార్టీకి 10 సంవత్సరాల అజ్ఞాతవాసం ముగిసిందని,అప్పుల ఆంధ్రప్రదేశ్ ను కాపాడాలంటే ఒక కాంగ్రెస్ పార్టీ వలనే అవుతుందని నమ్మి కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ ఉండాలనే వైయస్ రాజశేఖర్ రెడ్డి కలను నిజం చేయాలని ఉద్దేశంతో వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలోకి రావడం శుభ పరిణామం అని ఆమె అన్నారు.కాంగ్రెస్ పార్టీ విజయ బావుట ఎగురవేయుటకు వైయస్ షర్మిల మూలస్తంభం అవుతుందని తన ప్రగాఢ నమ్మకాన్ని తెలిపారు.

పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: ప్రభుత్వం ఇటీవల పెంచిన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని విస్సన్నపేటలో గురువారం నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక మార్కెట్‌యార్డు వద్ద జరిగిన సభలో పలువురు వైసీపీ నేతలు పాల్గొని, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. ప్రజలకు మరింత సంక్షేమం అమలు కోసం రానున్న ఎన్నికల్లో వైసీపీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్.వెంకటరమణ, సర్పంచి నాగమల్లేశ్వరి, జడ్పీటీసీ సభ్యుడు బీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, మండల కన్వీనర్ అనుమోలు శివబాజి, నాయకులు ఎన్‌వి.కుటుంబరావు, భూక్యా రాణి, ఓలేటి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

వివక్ష లేకుండా పింఛన్ల మంజూరు ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కంచికచర్ల: కులం, మతం, వర్గం, ప్రాంతం, పార్టీ అనే తారతమ్యాలు లేకుండా లంచాలు వివక్షకు అవకాశం ఇవ్వకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందివ్వడం జరుగుతుందని శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు అన్నారు.గురువారం నాడు కంచికచర్ల ఎంపిడిఓ కార్యాలయం నందు మండల పరిధిలో 137 మంది లబ్దిదారులకు రూ 3,000 పెరిగిన నూతన పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పాల్గొని మంజూరైన పెన్షన్లు నగదును లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ మొండితోక జగన్మోహనరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందివ్వడం జరుగుతుందని అన్నారు.నేడు అర్హులైన అవ్వ,తాతలకు అక్కా చెల్లెళ్లకు నూతనంగా పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. దేశంలో అత్యధికంగా పెన్షన్ అందిస్తున్న రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కానూరి శిల్ప,ఎంపిపి షేక్ మలక్ బషీర్ జెడ్ పి టి సి వేల్పుల ప్రశాంతి, సర్పంచ్ వేల్పుల సునీత, ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు, కార్యదర్శి సయ్యద్ ఖదీర్ మీర్జా వలి, సచివాలయం సిబ్బంది వాలంటర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తుదిదశ చేరుకున్న అంబేద్కర్ స్మృతివనం పనులు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మాణమవుతున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్మృతివనం పనులు తుదిదశకు చేరాయని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్మృతివనం నిర్మాణ పనులను స్పెషల్ సీఎస్ వై శ్రీలక్ష్మి, విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గురువారం పరిశీలించారు. నిర్మాణమైన మ్యూజియం, మినీ థియేటర్‌లో అంబేద్కర్ జీవిత చరిత్రను స్వయంగా వీక్షించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజయవాడ నగరంలో 19 ఎకరాల విస్తరణలో అభివృద్ధి చేస్తున్న అంబేద్కర్ స్మృతివనంలోని మ్యూజియంలో ప్రదర్శించే ఛాయాచిత్రాలు, కళాఖండాలు అంబేద్కర్ చిన్నతనంలో చేసిన కృషి, దేశంలో అత్యంత గౌరవమైన నాయకుడిలా మారడానికి తన మార్గంలోని అడ్డంకులను ఎలా అధిగమించారో తెలియజేసే చిత్రాలు, ఆడియో, వీడియోల ద్వార తెలిపేందుకు మినీ థియేటర్ సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

బాల్య వివాహాన్ని నిలిపివేసిన ఐసీడీఎస్ అధికారులు

విశాలాంధ్ర-వీరులపాడు: మండలం లో ఒక గ్రామం లో జరుగుతున్న బాల్యవివాహాన్ని ఐసీడీఎస్ అధికారులు గురువారం అడ్డుకున్నారు.రాబడిన సమాచారం మేరకు జరుగుతున్న బాల్య వివాహాన్ని ఆపివేయించినట్లు ఐసీడీఎస్ సూపర్వైజర్ ప్రభావతి తెలిపారు.వివాహం జరుపుతున్న రెండుకుటుంబాలకు, స్థానికులకు బాల్య వివాహాలు చేసుకోవటం వలన జరిగే అనర్థాలను వివరించినట్లు ఐటీడీసీ అధికారులు తెలిపారు.

KONDAPALLI MUNICIPALITY

'e' Procurement Tender Notice

Tender Notice No: 1735, 32M/2023/E1 Dt: 03-01-2024

1. No. of Works	2 No.
2. Total value of Works	Rs. 53, 59,000.00
3. Bid Document Download Starting Date	04-01-2024, 11.00 AM
4. Bid Document Download End Date	09-01-2024, 03.00 PM
5. Last Date & Time for Receipt of bids	09-01-2024, 03.30 PM
6. Bid opening Date	09-01-2024, 04.00 PM

Further details can be seen @ 'e' procurement Market Place at "www.tender.apeprocurement. gov.in"

Sd/- Commissioner,
Kondapalli Municipality

నగరంలో గులాబీల ప్రదర్శన

-ఆంధ్రా నర్సరీ ఫార్మర్స్ ఆధ్వర్యంలో మొక్కలపై అవగాహన

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : ఆంధ్రా నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్, రోజ్ సొసైటీ సంయుక్తంగా ఏర్పాటుచేసిన గులాబీ ప్రదర్శనను గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పూల మొక్కల పెంపకం సృజనాత్మక కళ అన్నారు. అందమైన పూల వర్ణాలతో పరిసరాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్ది అందమైన సమాజం లక్ష్యంగా, పర్యావరణ పరిరక్షణలో భాగంగా గులాబీల ప్రదర్శన నగరంలో ఏర్పాటుచేయడం అభినందనీయమని తెలిపారు. ఇటువంటి ప్రదర్శన ఏర్పాటుచేసిందుకు సహకరించిన ఆంధ్రా నర్సరీ ఫార్మర్స్ అసోషియేషన్ కృషిని కొనియాడారు. ఆంధ్రా నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దండా వీరాంజనేయులు, ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మొక్కలపై అవగాహన కల్పించడంతో పాటు, మొక్కలను ఏవిధంగా పెంచాలో తెలియచేడమే ప్రధాన ఉద్దేశంగా నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ కృషి చేస్తుందన్నారు. అలాగే విజయవాడ నగరంలో ఏర్పాటుచేసిన గులాబి మొక్కల ప్రదర్శనతో పాటు, హార్టి కల్చరల్ షోలో తమ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. గులాబీ మొక్కలతో పాటు అందమైన వివిధ రకాలైన మొక్కలను ఈ ప్రదర్శనలో ఉంచినట్లు తెలిపారు. అలాగే ఇక్కడ ప్రదర్శన జరిగే రోజులలో ప్రదర్శనలోని ఆంధ్రా నర్సరీ ఫార్మర్స్ స్టాల్ వద్ద 'క్యూ అర్ కోడ్ను స్కాన్ చేయాల్సి ఉంటుందన్నారు. దీని ద్వారా ప్రతి గంట గంటకు లక్కీ డ్రా నిర్వహించి విజేతలైన వారికి బహుమతులనే అందచేయనున్నట్లు తెలిపారు. అలాగే ప్రదర్శనకు హాజరైన ప్రతి ఒక్కరికీ మొక్కలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. తొలిరోజు నిర్వహించిన ఆంధ్రా నర్సరీ ఫార్మర్స్ లక్కీ డ్రాలో ఎం.శ్రేష్ట, డి.ప్రీతిక. వాణ విజేతలుగా నిలిచారని తెలిపారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె.వి. సత్యనారాయణ, సెక్రటరీ శ్రీనివాసరావు, ట్రెజరర్ కిషోర్ కుమార్. కిరణ్ కుమార్. లోవరాజు తదితరులుపాల్గొన్నారు.

6న జూనియర్ బాలికల హ్యాండ్ బాల్ జిల్లా జట్టు ఎంపిక

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : ఉమ్మడి కృష్ణా జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాలికల హ్యాండ్ బాల్ జిల్లా జట్టు ఎంపిక నున్న జిల్లా పరిషత్ హైస్కూల్ లో జరుగుతాయని అసోసియేషన్ అధ్యక్షుడు కె వి ఆర్ కిషోర్,కార్యదర్శి జె.సింహాచలం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎంపికలో పాల్గొనే బాలికలు 2004, 2005,2006,2007 సంవత్సరం లో జన్మించి ఉండాలని,ఎంపికైన జట్టు ఈ నెల 11 నుంచి 13 వరకు కడప జిల్లా రాజం పేట లో జరిగే అంతర జిల్లాల పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.పాల్గొన దలచిన బాలికలు 6 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు ఆధారు,వయస్సు ధృవీకరణ పత్రాలతో హాజరు కావాలని తెలిపారు.

ఇంటింటికి అయోధ్య రామ స్పర్శ అక్షింతలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : విశ్వ హిందు పరిషత్ ఆధ్వర్యంలో 3 వ వార్డులో ఇంటింటికి అయోధ్య రామ స్పర్శ అక్షింతలను పంపిణీ చేశారు. గురువారం కోదండ రామాలయాన్ని కేంద్రంగా చేసుకుని విశ్వ హిందు పరిషత్ జిల్లా అధ్యక్షులు బూరగడ్డ శ్రీనాథ్, ప్రాంత ఉపాధ్యక్షులు పల్నాటి వెంకట స్వామి నాయుడు పిలుపు మేరకు అయోధ్య సీతారామచంద్రుల స్పర్శ అక్షింతలు ప్రతిమ పత్రాలు ధర్మచార్య సంప్రర్క్, టీటీడి మండల ధర్మాచార్యులు అన్నపరెడ్డి కృష్ణ ఆధ్వర్యంలో ఇంటింటికి వితరన చేశారు. ఈ కార్యక్రమంలో నన్నపనేని సత్యనారాయణ, బచ్చు రామకృష్ణ దంపతులు, కోదాండ రామాలయ అర్చకులు బాబీ భజన మండలి సభ్యులు, జ్యోతివాణి, రామిశెట్టి రాధా, సాయి లీలా ఫణీంద్ర, కోదండ రామాలయం భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

బాబు షూరిటీతోనే భవిష్యత్ గ్యారింటీ

విశాలాంధ్ర-అవనిగడ్డ : బాబు షూరిటీతోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్కు గ్యారింటీ చేకూరుతుందని తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారింటీ కార్యక్రమంలో భాగంగా అవనిగడ్డలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి రాష్ట్ర జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ప్రధాన ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మానిఫెస్టోను మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఆదేశాల మేరకు పలు ప్రాంతాల్లో వివరించారు. మిని మానిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేసి మానిఫెస్టోలో ప్రకటించిన విధంగా మహిళలకు తల్లికి వందనం, ఆడబిడ్డనిధి, దీపం పథకం క్రింద మూడు గ్యాస్ సిలెండర్లు పంపిణీ, నిరుద్యోగ భృతి, ఇంటింటికి సురక్షితమైన త్రాగు నీరు, ఉచిత బస్సు ప్రయాణం, బిసిలకు రక్షణ చట్టంతో పాటు నిరుపేదలను సంపన్నులు చేసే విధంగా తదితర పథకాలను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జిల్లా ఎస్.సి సెల్ నాయకులు మాచవరపు ఆదినారాయణ, పట్టణ పార్టీ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మణ, బిసి నాయకులు లుక్కా శ్రీనివాసరావు, మోగావత్తు గోపి, చెన్ను గాంధీ, బచ్చు రఘునాథ్, విశ్వనాధుని మురళి, ఘంటశాల రాజమోహన్‌రావు, మత్తి ప్రసాద్, కూనపరెడ్డి చంద్రశేఖర్, కొండవీటి పాండు రంగారావు, భోగాది బసవ పున్నయ్య, భూపతి నాగ నాంచారయ్య లతో పాటు పెద్దన ఆ పార్టీ నేతలు పాల్గొన్నారు.

నేడు జనసేన భారీ ర్యాలీ

విశాలాంధ్ర-అవనిగడ్డ : శుక్రవారం ఉదయం జనసేన పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు జనసేన జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపారావులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్షయ డెవలపర్స్ అధినేత మాదివాడ వెంకట కృష్ణ(క్రిస్టియన్) బుధవారం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో చేరి శుక్రవారం నియోజకవర్గానికి వస్తున్న శుభ సందర్భంగా జీలగలగండి నుండి మాజేరు, లక్ష్మీపురం, చల్లపల్లి పెదప్రోలు, మోపిదేవి గ్రామాల మీదుగా అవనిగడ్డకు భారీ వాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఈ ర్యాలీలో జనసైనికులు, జనసేన నేతలు, వీర మహిళలు, తెలుగుదేశం పార్టీ నేతలు, అభిమానులు వేలాదిగా పాల్గొని ర్యాలీని విజయవంతం చేస్తూ అవనిగడ్డలో భారీగా వెంకట కృష్ణకు స్వాగతం పలకాలి అన్నారు. సాయంత్రం 6 గంటలకు బహిరంగ సభ కరిపినేని రంగనాయకమ్మ స్మారక బాలికోన్నత పాఠశాల (గర్ల్ హై స్కూల్) ప్రాంగణంలో జరుగుతుందని సభను కూడా విజయవంతం చేసి కృష్ణను ఆశీర్వదించాలన్నారు.

31న యుద్ధభేరి మహాసభ

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : మాదిగల చిరకాల కోరిక అయిన వర్గీకరణ చేయటం,రానున్న ఎన్నికల్లో మాదిగలకు చట్టసభలో రాజకీయ సమన్యాయం చేయాలని కోరుతూ ఈనెల 31న విజయవాడలోని జింఖానాగ్రౌండ్‌లో మాదిగ,రెల్లి,డక్కలి ఉపకులాలతో యుద్ధభేరి మహాసభ నిర్వహిస్తున్నామని ఏపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వర రావు మాదిగ తెలిపారు. గురువారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో యుద్ధభేరి సన్నాహక సమావేశం నిర్వహించారు.అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బి.జె.పి. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో పెడతామని బిజెపి నాయకులు చెప్పి 10 ఏళ్ళు గడుస్తున్నా ఎందుకు చట్టం చేయలేదని నిలదీశారు.గతంలో ఏ కమిటి లేకుండానే ఈ.బి.సి లకు పార్లమెంటులో చట్టం చేసిన మోడీ ఈ ఎన్నికల్లో మహిళా బిల్లుకు చట్టం చేసిన మోడి వర్గీకరణపై ఇప్పటికే అనేక కమీషన్లు వేసిన నివేదికలు ఉన్నాయని వాటి ఆధారంగా బిల్లు పెట్టి చట్టం చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పక్షాలు మాదిగలకు వాటి ఉపకులాలకు 21 అసెంబ్లీ,4 పార్లమెంట్ స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.గతంలో మందాకృష్ణ తెలంగాణ బిల్లు పెట్టండి వర్గీకరణ బిల్లును అపండి అని అడ్డుకున్న సంగతి మరువరాదన్నారు. తన స్వార్థం కోసం మాదిగల బలిదానాలను కుడా సోమ్ము చేసుకున్నారని అగ్రహాం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఎన్నికలు ఏపిలో వస్తున్నాయని ఇక్కడకు రావటానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఆటలు సాగన్విమని రాష్ట్రంలో అడుగుపెట్టకుండా అడ్డుకుంటామన్నారు.ఈ నెల 31న ఛలో జింఖాన గ్రౌండ్‌లో జరపతలపెట్టిన మాదిగ, రెల్లి, దక్కలి ఉప కులాల యుద్ధ భేరి మహాసభకు ఉమ్మడి 13 జిల్లాల నుండి వేలాదిగా తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు కూచిపూడి శాంతి కిరణ్ మాదిగ,కలపాల సురేష్,ఉపాధ్యక్షులు మల్లాది ప్రసాద్‌రావు,కర్నె శ్రీనివాస్,శీరంశెట్టి నాగేంద్ర, సంజీవ వర్మ,చెరకూర కిరణ్,మట్టా వరసాయి ప్రసాద్, జి.నాగమణి,ఆకారపు కుమారి,తదితరులు పాల్గొన్నారు.

5 నుంచైనా పింఛన్లు పంపిణీ చేసేనా?

విశాలాంధ్ర-కూచిపూడి : జనవరి నెలలో పంపిణీ చేయాల్సిన 8,874 వైయస్సార్ పెన్షన్ కానుక ద్వారా లబ్ధిదారులకు అందించాల్సినరెండు కోట్ల 57 లక్షల 46 వేల రూపాయలు నిధులు సచివాలయాలకు గురువారం సాయంత్రానికి కూడా జమపడలేదు. బుధవారం నాటికి 50% పెంక్షను నిధులు అవురుపూడి సచివాలయానికి.6.59 లక్షల రూపాయలు, అయ్యంకికి.రూ.8,83,500, భట్లపెనుమర్రుకు.రూ.6.82 లక్షలు, కాజ-1 కు.రూ.14.34 లక్షలు, కోసూరుకు.రూ.11.34 లక్షలు, నిడుమోలుకు.రూ.8.52 లక్షలు, పెదపూడికి.రూ.10,08,500, పెదసనగల్లుకు.రూ.8.91 లక్షలు, వేములమడ సచివాలయానికి రూ.6,44,500లు జమపడ్డాయి. అయితే ఈ సచివా లయాలకుమిగిలిన మొత్తం తో పాటు మిగిలిన ఏడు సచివాలయాలైన కూచిపూడి, మంత్రి పాలెం, కాజ-2, మొవ్వ-1, మొవ్వ-2, చినముత్తేవి, పెదముత్తేవి లకు గురువారం పూర్తిగా బ్యాంకులలో జమపడతాయని అధికారులు వివరించడంతో బ్యాంకులకు వెళ్లిన సచివాలయాల వెల్ఫేర్ అండ్ అసిస్టెంట్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు నిధులు జమ పడక సాయంత్రం వరకు నిరీక్షించి తిరిగి వచ్చారు. ఇదిలా ఉండగా ప్రతి సచివాలయంలో మంజూరైన కొత్త పింఛన్లు పంపిణీని ఇద్దరే లబ్ధిదారులకు అందజేయాలని ఎమ్మెల్యే సమక్షంలోఅధికారులు ఆదేశాలు జారీ చేయటంతో ప్రతి సచివాలయానికి ఇద్దరు వేసి వచ్చారు. వారికి కూడాఆయా పంచాయతీ సర్పంచుల ద్వారా ఎమ్మెల్యే తో కలసిమూడేసివేల రూపాయల పెన్షన్ అందజేసి ఫోటోలు తీయించుకున్నారు. అయితేబ్యాంకులలో డబ్బులు జమ పడని సచివాలయ ఉద్యోగులు మీ పెన్షన్ డబ్బులురేపుఇస్తామని పేర్కొంటూఇచ్చినఆడబ్బులు వెనకకి తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం!!!.

కొండకు తరలుతున్న భవానీలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఇరుముడులతో భవానీలు దుర్గమ్మ కొండకు బయలుదేరారు. గత 40 రోజులుగా భవానీ మాల ధరించి భక్తులు ఉదయం సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వారి శక్తి కొలది అర్చనలు చేశారు. ఉదయం సాయంత్రం సంధ్య వేలలో ఎముకులను కొరికే చలిని సైతం లెక్కచేయకుండా స్నానాలు ఆచరించి అమ్మవారికి అష్టోత్ర శతనామార్చలు, పూజలు నిర్వహించి వారి వారి శక్తి కొలది అమ్మవారికి నైవేధ్యాలు సమర్పించి గురువారం రాజరాజేశ్వరి సహిత రాజశేఖర స్వామి వారి దేవస్థానంలో ఇరుముడలను కట్టుకుని పాదయాత్రగా గ్రామదేవత లంకమ్మ అమ్మవారి ఆలయానికి అక్కడ నుండి వంతెన సెంటర్‌లో గల ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆలయానికి తరలివచ్చి వారు ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనంలో విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయానికి బాల సుబ్రమ్మాహ్యం, భవాని స్వామి ఆద్వర్యంలో భక్తులు తరలివెళ్ళారు.

నైట్ వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేసుకోండి

విశాలాంధ్ర-అవనిగడ్డ : రాత్రి సమయంలో ఆశాదులు గుడి వద్ద లేకుండా ఉండేందుకు నైట్ వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేసుకోవాలని కోరుతూ ఎగ్జిక్యూటీవ్ అధికారికి అర్జీ సమర్పించినట్లు ఆలయ అర్చక సంఘం గురువారం విలేకరులకు తెలిపారు. అర్చక సంఘం అధ్యక్షులు పెనుమూడి చంద్రశేఖర్, గౌరవ అధ్యక్షులు టి బాలకృష్ణ, సెక్రటరీ సి భాస్కరరావులు విలేకరులతో మాట్లాడారు. నెల 2 వ తేదిన లంకమ్మ అమ్మవారి ఆలయంలో హుండీలోని నగదును తస్కరించినట్లుగా వచ్చిన ఆరోపనలపై సిసి ఫుటేజ్‌లను పరిశీలించగా అవనిగడ్డ వినుకొండయ్య కుమారుడు నాగభూషణం చేసినట్లుగా తేలిందన్నారు.ఈ సిసి ఫుటేజ్‌లను ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ , సభ్యులు పోలీసు వారి సమక్షంలో ఆలయ ఆశాదులు ధృవీకరించడం జరిగిందని అర్చక కమిటీ మరియు అర్చక సభ్యులందరి తీర్మనంగా తస్కరణకు పాల్పడిన నాగభూషణం కుటుంబ సభ్యులైన కొడుకు, కూతుర్లకు ఇక వంతు లేకుండా పూర్తిగా తొలగించడం జరిగిందని, ఈ తస్కరణ అవనిగడ్డ ప్రసాద్ వంతులో జరగడం వలన ఈ రోజు నుండి సంవత్సరం పాటు వంతును తప్పుగా భావించి రద్దు చేయడం జరిగిందన్నారు. 06.11.2022 వ తేదిన అవనిగడ్డ ప్రసాద్ గుడి వంతులో లంకమ్మ తల్లి ఆలయంలో ని హుండీలకు అట్టముక్కలు పెట్టినటువంటి విషయం గురించి భక్తులు అడిగిన ప్రశ్నకు హుండీలో డబ్బులు వేస్తున్న తరుణంలో భక్తుడికి హుండీలో అట్టముక్కలు తగలడంతో భక్తులు అడగగా అప్పటి ఈఓ దృష్టికి తీసుకువెళ్ళామని సిసి కెమెరా ఆధారంలో ఈఓ పరిశీలించారని ఆశాదులే అట్టముక్కలు పెట్టారని దుష్ ప్రచారం చేస్తున్నారని, అట్టముక్కలకు, ఆశాదులకు ఏ విధమైన సంబంధం లేదని, మొన్న 2 వ తేదిన జరిగిన సంఘటనపై కొంత మంది ఆశాదులను కించ పరుస్తూ మాట్లాడుతున్నారని ఆశాదులు ఆందోళన వ్యక్తపరిచారు. గతంలో దేవాలయంలో జరిగిన పరిణామాలకు ఆశాదులకు ఏ విధమైన సంబంధం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు టి బస్వారావు, టిటివి నాగరాజు, బసవయ్య, ప్రసాద్, నాగేశ్వరరావు లతో పాటు పలువురు ఆలయ ఆశాదులు పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధితురాలికి ఆర్థిక చేయుత

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం మచిలీపట్నం నగర పాలక సంస్థ పరిధిలోని 8.వడివిజన్ విశ్వబ్రాహ్మణ కాలనీకి చెందిన "పోలిమెట్ల పద్మావతి" భర్తను కోల్పోయి కొడుకు ఆసరాతో బ్రతుకుతున్న ఆమెకు క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ కావడంతో నిరుపేద అయిన ఆమె పరిస్థితిపై స్పందించిన డివిజన్ ఇన్చార్జ్ కర్రీ మహేష్ జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ దృష్టికి తీసుకువెళ్లి నిరుపేద కుటుంబానికి జన సైనికుల సహకారంతో బండి రామకృష్ణ వైద్య ఖర్చుల నిమిత్తం అందజేశారు. బండి రామకృష్ణ మాట్లాడుతూ పోలిమెట్లపద్మావతి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడుతామని వైద్య పరీక్షల నిమిత్తం రూ.10 వేలు ఇచ్చామని నిరుపేద కుటుంబం కావడం చేత మా వంతు సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు స్థానికులు మానవతావాదులు స్వచ్ఛంద సంస్థలు స్పందించి బాధిత కుటుంబానికి చేయూతనివ్వాలని రామకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్, జిల్లాజనసేన నాయకులు చౌదరి ,జన్ను నాగరాజు,మోకరవి,డివిజన్ ఇన్చార్జిలు చిరంజీవి పృథ్వి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

రేపు రాజశేఖర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపి

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఈ నెల 6 వ తేది శనివారం ఉదయం రాజరాజేశ్వరి సహిత రాజశేఖర స్వామి వారి దేవస్థానంలోని హుండీలను దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షంలో లెక్కింపులు జరుగుతుందని ఆలయ కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ సింహాద్రి రామనాధన్ బాబు లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హుండీ లెక్కింపులో పాల్గోనేందుకు ఆశక్తి కలిగిన వారు డ్రస్ కోడ్ పాటిస్తూ పాల్గోనవచ్చన్నారు.

నేషనల్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కి ఎంపికైన వి.పి. ఎస్ సిద్ధార్థ విద్యార్థులు.

విశాలాంధ్ర-విజయవాడ : అరవింద సీబీఎస్ స్కూల్ కుంచనపల్లిలో అండర్ -17 నేషనల్ స్కూల్ గేమ్స్ ఆఫ్ ఇండియా కు వి.పి.ఎస్ సిద్ధార్థ విద్యార్థులు ఎంపికైయ్యారు. .హిత్ జైన్, వై.ఆదిత్య ఉదయ్, ఎ.లిఖితాక్ష్, జె.గౌతమ్, వై.వి శ్రీమంత్, సి హెచ్. సిధార్థ, పి.ధీరజ్ ఎంపికైయ్యారు. కోచ్ డి. భీమరావు ను విద్యార్థులందరిని బుధవారం జరిగిన అభినందన సభలో పాఠశాల ప్రిన్సిపాల్ మేడ. సీతారామయ్య, వైస్ ప్రిన్సిపాల్ రోజ్ మేరి, హెచ్. ఎమ్ జయలక్ష్మి అభినందించారు.

ప్రభుత్వ ఆసుపత్రికి సాయం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : ప్రముఖ సంస్థ అయిన హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, పైప్ లైన్ సూర్యాపేట వారు పెనుగంచిప్రోలు లో ఉన్న ప్రాథమిక చికిత్స కేంద్రంకు రెండు యూనిట్స్ ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్స్ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా సహాయం చేసారు. ఈ కార్యక్రమంలో హెచ్ పి సి ఎల్ డి.జి.ఎం గంగవరపు అంకయ్య , ఆఫీసర్ గౌతమ్ ,పి . హెచ్. సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్. ఇందిర మరియు ఇతర పి .హెచ్. సి సిబ్బంది పాల్గొన్నారు. ఈ ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్స్ ఎంతోమందిని ప్రాణాపాయ స్థితి నుండి కాపాడుతాయని అందుకుగాను డాక్టర్ ఇందిర హెచ్.పి. సి. ఎల్ చేసిన సహాయంకి కృతజ్ఞతలు తెలిపారు.

మీ కుటుంబానికి మేలు జరిగితేనే ఆశీర్వదించండి : ఎమ్మెల్యే.

విశాలాంధ్ర- కంచికచర్ల:కంచికచర్ల మండలంలోని "చెవిటికల్లు" గ్రామంలో గడపగడపకు -మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల బుక్ లెట్ లను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రజలకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అన్ని కుటుంబాలకు మేలు చేశాం.. ఇదే విషయాన్ని గుర్తు చేస్తూ మీ కుటుంబానికి మేలు జరిగిందని అనుకుంటేనే.. మళ్లీ ఆశీర్వదించండంటూ ప్రజలను కోరుతున్నామని తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించి నిరుపేదల ఆర్థిక అభివృద్ధికి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి తోడ్పాటు అందిస్తున్నారని చెప్పారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి అని గత తెలుగుదేశ పాలకుల మాదిరిగా ప్రచారానికే పరిమితం కాకుండా.. ముఖ్యమంత్రి వైయస్ జగన్ చేతల్లో చేసి చూపుతున్నారన్నారు. గత ప్రభుత్వాలు మహిళలను విస్మరిస్తే, సీఎం జగన్ మోహన్ రెడ్డి మాత్రం మహిళా రక్షణకు అధిక ప్రాధాన్యం ఇవ్వటంతో పాటు ప్రతి ఒక్క సంక్షేమ పథకంలోనూ మహిళలను భాగస్వామ్యం చేస్తున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా గత ప్రభుత్వాలకు సాధ్యం కాని రీతిలో నామినేటెడ్ పదవులలో సైతం మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. మంచి చేస్తున్న ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి వైయస్ జగన్ కు రానున్న ఎన్నికల్లో మద్దతు పలకాలని ప్రజలను ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు కోరారు.ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు ..

నేడు జగనన్నకు చెబుదాం

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు ఆదేశాల మేరకు నిరంతరం ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోన్న జగనన్నకు చెబుదాం కార్యక్రమం జనవరి నెలకు గాను విజయవాడ తూర్పు నియోజకవర్గం పటమటలోని బొబ్బ వెంకటేశ్వరరావు కాంప్లెక్స్ సర్కిల్-3 కార్యాలయంలో శుక్రవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జనవరి 12వ తేదీన నగరంలోని పశ్చిమ నియోజకవర్గం చిట్టినగర్ నగర పాలక సంస్థ సర్కిల్-1 కార్యాలయం కలరా హాస్పిటల్ వద్ద జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పాల్గొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.